17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 07 జూన్ 2024 | పేజీలు 8



కథనం 2

## దోచుకున్నారు.. దాచుకున్నారు..

# అను'మతులు' లేవ్!!

ఒక్క కమలానగర్ నిర్మాణాల్లోనే రూ.100 కోట్లు హాం ఫట్?

- అనంతలో ఎటు చూసినా అనధికారికమే
- అనుమతి నివాసానికితే.. ఏర్పాటు వ్యాపార సముదాయాలకా?
- అదే నిద్ర, మనీ మత్తులో నిఘా సంస్థలు
- ప్లానింగ్‌లో అమాంతం పెరిగిన ఆ అధికారుల ఆస్తులు



అనంతపురం కమలానగర్‌లో వెలసిన ఈ భవంతులన్నీ రెసిడెన్షియల్ నిర్మాణంకు అనుమతి తీసుకొని కమర్షియల్‌గా ఏర్పాటైనవే ...

ఒకటి కాదు.. రెండు కాదు.. 10 కాదు.. 100 కాదు..

అనంతలో ఎటు చూసినా అనధికారిక కట్టడాలే.
అక్కడి ఆ ప్లానింగ్ విభాగంలో అధికారులు
చేయాల్సిన పనులు ఎప్పుడో మానేసి
దోచుకున్నారు బాగానే దాచుకున్నారు.
విచ్చలవిడిగా అనంతనగరంలో ఒక్కో రకమైన
ఒక్కో నిర్మాణాలకు ఒక్కో రేట్ ఫిక్స్ చేసి
రూ. కోట్లలోనే ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసి
వారి వారి సొంత ఖాతాలను నింపుకున్నారు.

n అనంతపురం నగరపాలక, మేజర్ న్యూస్ -

04



## శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడకండి

### జిల్లా ఎస్పీ గౌతమిశాలి

**రాయదుర్గంలోని సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించిన జిల్లా ఎస్పీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడొద్దని జిల్లా ఎస్పీ గౌతమిసాలి సూచించారు. రాయదుర్గంలోని సమస్యాత్మక ప్రాంతాలలో ఎస్పీ పర్యటించారు. లక్ష్మీబజార్, కనేకల్లు రోడ్డు, ఓబుళాచారిరోడ్డు, నేసేపేట, శాంతి నగర్, వినాయకనగర్, తేరుబజార్, మారెమ్మగుడి కాలనీ, పైతోట, తదితర ప్రాంతాలలో కలియతిరిగారు. ఆయా కాలనీలలోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా ముఖ్యమైన కాలనీలలో మొబైల్ బృందాలచే పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రాయదుర్గం సి.ఐ శ్రీనివాసులు వెళ్లారు.

## సత్యసాయి జిల్లాకు... అమాత్యులయ్యే దెవరో?



జిల్లా నుంచి పెరుగుతున్న ఆశావహుల సంఖ్య

- రేసులో టిడిపి నుంచి సవితమ్మ, కందికుంట, ఎమ్మెస్ రాజు,సిందూర
- బిజెపి నుంచి సత్యకుమార్ యాదవ్

రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో మంత్రి పదవులకు కూడా పోటీ భారీగా పెరిగింది. ఉమ్మడి అనంత జిల్లాలోని 14 అసెంబ్లీ రెండు ఎంపీ స్థానాలు గెలిచి ఎన్డీఏ కూటమి స్వీప్ చేసింది. ఉమ్మడి జిల్లా నుంచి గెలిచిన కొందరు భారీ విజయం సాధించగా మరికొందరు 9 వేల లోపు మెజార్టీతో విజయం సాధించగా మడకశిర నుంచి ఎమ్మెస్ రాజు కేవలం 381 ఓట్లతో గెలుపొంది తన సత్తా చాటారు. అనంత జిల్లా నుంచి పయ్యావుల కేశవ్, పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులలో ఎవరో ఒకరికి ఆ అవకాశం ఉండగా సత్యసాయి జిల్లాలో కూడా అమాత్య పదవి కోసం ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది.

ధర్మవరం మేజర్ న్యూస్

సత్యసాయి జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలు ఉండగా అన్నింట ఎన్డీఏ కూటమి విజయం సాధించి స్వీప్ చేసింది. ఇందులో హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ పొందగా, కదిరి నుంచి కందికుంట వెంకటప్రసాద్ ఈ విజయంతో రెండవసారి అసెంబ్లీకి అడుగుపెడుతున్నారు. మిగిలిన నలుగురిలో పెనుగొండ నుంచి సవితమ్మ, పుట్టపర్తి నుంచి సింధూర, మడకశిర నుంచి ఎమ్మెస్ రాజు, ధర్మవరం బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ విజయం సాధించి మొదటిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. దీంతో అమాత్య పదవి కోసం తమదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎవరికి వారు సామాజిక సమీకరణాల దృష్ట్యా మనకే ఆ అమాత్య పదవి వస్తుందన్న నమ్మకాన్ని అంతర్గతంగా వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మంత్రివర్గంలో కూటమి భాగస్వామి పార్టీ అయినా బిజెపి కూడా మంత్రి పదవి రేసులో ఉండడం విశేషం.

మిగతా 2లో

## సమాచారం మీ వంతు..

# చర్యలు మా బాధ్యత

### ఆహార కల్తీని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం

### అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ చక్రవర్తి

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

ప్రజలందరూ పౌష్టిక ఆహారం తిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందులో భాగమే ప్రభుత్వాలు ఆహార తనిఖీ విభాగాలను ఏర్పాటు చేశారని, ఎక్కడైనా ఆహార పదార్థాలు కల్తీ జరిగిన సమాచారం ఇవ్వడం ప్రజలవంతని చర్యలు తీసుకోవడం తమ బాధ్యతని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ చక్రవర్తి స్పష్టంగా తెలియజేశారు. గురువారం 'మేజర్ న్యూస్' ఆయనను పలకరించగా ఈ విధంగా స్పందించారు. తమ శాఖలో సిబ్బంది, ఆర్థిక కొరత ఉన్నప్పటికీ ఉన్న

02 పేజీలో



# విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని బుక్కరాయ సముద్రం మండల పరిధిలో ఉన్న శివాలయం సమీపంలో విద్యుత్ షాక్ తగిలి చెక్కపనిలు చేసుకునే కార్మికుడు మహబూబ్ బాషా (35) విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. నగర శివారులోని ఓ ఇంటి వద్ద చెక్క పనులు చేసుకునేందుకు గురువారం ఉదయం వెళ్ళాడు. నగరంలోని పాతూరు కు చెందిన కార్మికుడు నగర శివారు ప్రాంతం కావడంతో అక్కడికి వెళ్ళాడు. సాయంత్రం పని ముగిసిపోతుందని వర్షం పడినప్పటికీ పనులు చేశాడు. దీంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో విద్యుత్ తగిలి కింద పడిపోయాడు. దీంతో గమనించిన స్థానికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గొడవలు, అల్లర్లకు
# దిగితే ఎవర్నీ ఉపేక్షించకండి

ఉరవకొండ పట్టణంలో పర్యటించి తాజా పరిస్థితులపై ఆరా తీసిన జిల్లా ఎస్పీ



ఉరవకొండ/ అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గొడవలు, అల్లర్లకు దిగితే ఎవర్నీ ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. ఉరవకొండ పట్టణంలో పర్యటించి తాజా పరిస్థితులపై ఎస్పీ గారు ఆరా తీశారు. పట్టణంలోని క్లాక్ టవర్, పాతపేట, గాంధీబజార్, తదితర ప్రాంతాల్లో తిరిగారు. సమస్యాత్మక కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిరంతరం మొబైల్ పార్టీలచే పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఇంకా అవసరమనుకుంటే పట్టణంలోనే కాకుండా గ్రామాల్లో కూడా పికెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీసు స్టేషన్ ను విజిట్ చేసి పోలీసు అధికారులతో మాట్లాడారు. ఆ పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి, ఉరవకొండ సి.ఐ సురేష్ బాబు, ఎస్సై రాఘవేంద్రప్పలు వెళ్లారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో
# శనైశ్చర జయంతి పూజలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శనైశ్చర జయంతి ని పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తపోవనం లోని శివ శక్తి సాయి దేవాలయం లో గురువారం నాడు శనేశ్వరునికి ఉదయం పంచామృత అభిషేకం, శనికి ప్రీతికరమైన నల్ల నువ్వులతో తిలతైలాభిషేకం, నువ్వుల బియ్యం తో కలిపి ప్రత్యేక అర్చన, నువ్వులతో చేసినటువంటి ప్రత్యేక పిండి వంటలను స్వామి వారికి ప్రసాదం గా సమర్పించి దేవరకొండ బాలాజీ శర్మ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. అతి శీఘ్రంగాశనేశ్వరుని అనుగ్రహం పొందుట కొరకు,జాతక రిత్యా, గోచర రిత్యా, శని దశ, అంతర దశ, అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏలినానాటి శని ప్రభావం ఉన్న వారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, దేవాలయం ఎదుట అన్న ప్రసాదాన్ని అందచేసారు.ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి, మాజీ కార్పొరేటర్ వెంకట కృష్ణ ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మ శ్రీరాములు,దేవేంద్ర, కె.కె గాంధీ, దీప, అనిల్ కుమార్, సాయి ట్రస్ట్ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లాకు... అమాత్యులయ్యేదెవరో?

›› మొదటి పేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ పరంగా తీసుకుంటే సత్య సాయి జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయగా బిజెపి ఒక అసెంబ్లీ స్థానంలో పోటీ చేసి అందరు విజయం సాధించారు. హిందూపురం నుంచి హ్యాట్రిక్ విజయాన్ని పొందిన నందమూరి బాలకృష్ణ, మంత్రి పదవికి దూరంగా ఉండే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది, మిగిలిన 5 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఒకరికి అమాత్య పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అనంత జిల్లాలో పయ్యావుల కేశవ్ కు మంత్రి పదవి తగ్గే అవకాశాలు మెండుగా ఉండగా, పరిటాల సునీత కాలువ శ్రీనివాస్ కూడా రేసుల ముందున్నారు. ఇందులో పయ్యావుల కేశవ్, పరిటాల సునీత కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కాగా కాల్వ శ్రీనివాసులు బిసి బోయ వర్గానికి చెందిన వారు. అనంత జిల్లాలో బీసీకి అవకాశం ఇస్తే జిల్లాకు ఓసీలకు అవకాశం ఉంటుందన్నది రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. సత్యసాయి జిల్లాలో బీసీ కు అవకాశం కల్పిస్తే కురువ సామాజిక వర్గానికి చెందిన సవితమ్మ, చేనేత వర్గానికి చెందిన కందికుంట వెంకటప్రసాద్, బిజెపికి కేటాయిస్తే యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్య కుమార్ యాదవ్ లలో ఎవరో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయిస్తే మడకశిర నుంచి గెలుపొందిన ఎమ్మెస్ రాజు ఉన్నారు. ఈయన పార్టీ కోసం కష్టపడి కేసులను కూడా ఎదుర్కొన్నారు. అసెంబ్లీలో గట్టిగా మాట్లాడే పోరాటం పటిమగల వ్యక్తిగా పేరుంది. ఓసి కేటాయించాల్సి వస్తే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఈమె అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొందని కాకుండా విద్యార్థికురాలు కూడా. ఈమె మామ పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో మంత్రిగా చీఫ్ విప్ గా విప్ గా ఎమ్మెల్సీగా ఎన్నో పదవులను పొందారు. పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీకి అంకితభావంతో పనిచేయడం వల్లనే ప్రస్తుతం ఆయన కోడలు సింధూర కు ఎమ్మెల్యే సీటు కేటాయించారు. నందమూరి బాలకృష్ణను మినహాయిస్తే మిగిలిన 5 మందిలో ఒకరికి మంత్రి పదవి దక్కే ఛాన్సు మెండుగా కనిపిస్తున్నాయి. అమాత్య పదవిని దక్కించుకునే అదృష్టవంతులెవరో వేచి చూడాలి మరి.

### ఢిల్లీ స్థాయిలో సత్య కుమార్ పావులు...

ధర్మవరం నుంచి బిజెపి తరపున గెలుపొందిన సత్య కుమార్ యాదవ్ మంత్రి పదవి కోసం ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి తమ అభిమతాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఢిల్లీ స్థాయిలో తనకున్న విశేష పలుకుబడును ఉపయోగించి అమాత్య పదవిని దక్కించుకోవడానికి అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బిజెపికి రెండు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉంది. ఇందులో సుజనా చౌదరికి మంత్రి పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరో మంత్రి పదవి కోసం బిజెపిలోని నలుగురు వ్యక్తులు ఆశిస్తున్నారు. ఇందులో బీసీ పరంగా ఎలాగైనా మంత్రి పదవిని దక్కించుకోవాలని సత్య కుమార్ యాదవ్ ఇప్పటినుంచే ప్రయత్నాలు తనదైన శైలిలో కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనుండగా ఆ లోపే కొందరిని మంత్రి పదవిలోకి తీసుకునే అవకాశం ఉందని టిడిపి అధిష్టాన వర్గం పేర్కొంటోంది.

# సమాచారం మీ వంతు.. చర్యలు మా బాధ్యత

›› మొదటి పేజీ తరువాయి



వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అనుమానం ఉన్న హోటళ్ళు, రెస్టారెంట్లు, ఫిర్యాదుదారుల మేరకు స్పందిస్తూ తనిఖీలు చేపడుతున్నామని, ఎవరికైనా ఎక్కడైనా ఆహార ప్రేమికులకు ఇబ్బంది కలిగేలా తిండి పదార్థాల్లో కల్తీ జరిగినట్లు అనుమానాలు ఉంటే తమకు పక్కా సమాచారం అందిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆహార ప్రేమికులకు అందుబాటులో తమ కార్యాలయం లో ల్యాండ్ ఫోన్ కూడా ఏర్పాటు చేశామని, ఎవరైనా కార్యాలయ సమయంలో ఈ ల్యాండ్ నెంబర్ కు 08554 225479 కు కాల్ చేసి సమాచారం అందిస్తే తక్షణం స్పందిస్తామని తెలియజేశారు.



## ఎరువుల దుకాణదారులకు హెచ్చరిక

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గురువారం గుంతకల్లు అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి గుంతకల్లు లో వున్నటు వంటి ఎరువుల దుకాణాలను తనిఖీ చెయ్యగా అందులో కేజియేం ఏజెన్సీస్ షాప్ లో అమ్ముతున్నటు వంటి కంది మరియు ఆముదములకు సంబంచిన రిజిస్టర్ ల ను తనిఖీ చేయగా వాటిలో స్టాక్ వ్యత్యాసాలు, రిజిస్టర్ లు సక్రమంగా లేకపోవడం వలన వారికి 1.9క్వింటాల్, దాని విలువ 60,000 ను స్టాప్ సెల్ ఇవ్వడం జరిగినది. అలాగే మేడం మాట్లాడుతూ దుకాణదారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడిన నకిలీ మరియు నాణ్యత లేని కల్తీ విత్తనాలు రైతు లకు అమ్మినట్లు మా దృష్టి కి వస్తే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకొనే అవసరం ఐతే షాప్ నీ సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. డ్రైవర్‌కు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని శివపురం వద్ద ఆటోను ఆర్టిసి బస్సు ఢీకొని ఆటో డ్రైవర్ నాగేంద్రకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల గ్రామం నుంచి వేరుశనగ లోడుతో వస్తుండగా వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొనగా డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతనిని హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనంలో నుంచి పడి కార్మికురాలికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తాటిచెర్ల గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంలో నుంచి పడి మహబూబ్ బి అనే కార్మికురాలికి గాయాలైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఉపాధి పనులకు వెళ్తుండగా తమ సమీప బంధువు సిద్దయ్య ద్విచక్ర వాహనంలో వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడడంతో ఆమె తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలాజీ డి.ఎడ్ కళాశాలలో
# అడ్మిషన్స్ ప్రారంభం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్

అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బాలాజీ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలో రెండు సంవత్సరాల డీఎడ్ కోర్సు కు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రకాష్ తెలిపారు. ఎంట్రన్స్ లో క్వాలిఫై అయిన విద్యార్థులు ఆన్లైన్లో వెబ్ ఆప్షన్స్ ఇవ్వడానికి ఈనెల 8వ తేదీన చివరి తేదీ అని విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రకాష్ 9949357599 నంబర్ను సంప్రదించాలని సూచించారు.

### మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా

# డ్రామా జూనియర్స్ సీజన్ 7




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎప్పటికప్పుడు కొత్తకొత్త షోలు, సీరియల్స్తో రెట్టింపు వినోదాన్ని అందించే జీ తెలుగు ఈ వారం మరో రెండు సర్ ప్రైజ్ అందిచేందకు సిద్ధమైంది. అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుంది. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జి తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ ఆదివారం జూన్ 9న, సా. 6:00 గంటలకు ప్రసారమయ్యే ఈ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు అంతేకాదు భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం, జూన్ 10 నుంచి ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు ప్రసారం కానున్నది. ఇక ఈ సీజన్ కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్లో వ్యవహరిస్తున్నారు. యాంకర్గా శ్రీరామ్ వెంకట్ వ్యవహరించనున్నారు.

### సచివాలయ సిబ్బంది

# విధుల పట్ల బాధ్యత వహించాలి

### ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ, విధుల పట్ల తమ వంతు బాధ్యత వహించాలని ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. గురువారం మండలంలోని చిన్న ముష్టూర్, ఆమిద్యాల 1, 2 రాకెట్ల సచివాలయాలను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. మూమెంట్ పుస్తకంలో నమోదైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ హాజరు పట్ల ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది విభాగాలకు సంబంధించి విధుల పురోగతి, ప్రజలకు ప్రభుత్వం తరపున అందించే సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాల సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని, తమ విధుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. విధుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ అనాధికారికంగా హాజరు కాకూడదని, అలా జరిగితే బాధితులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం పరిపాలన అధికారి జయరాములు, పంచాయతీ కార్యదర్శులు నాగభూషణం, రమణ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మనూరు జయరాంకు అభినందనలు తెలియజేసిన న్యాయవాదులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు కోర్ట్ నందు న్యాయవాదులు బార్ అసోసియేషన్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ గుంతకల్ నియోజకవర్గం అభ్యర్థి గా గుమ్మనూరు జయరాం విజయం సాధించినందుకు కేకు కోసి విజయ అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి గుమ్మనూరు జయరాం సోదరుడు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ తదితరులు హాజరై న్యాయవాదులతో కలిసి కేకును కోశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మన్న, లక్ష్మీపతి, వెంకట్ నాయుడు, గురు ప్రసాద్, ఆర్ బడే సాబ్, జయరాం, హేమాద్రి, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, ఎన్ఎల్ ప్రసాద్, భాస్కర్ గౌడ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత

# మనందరి బాధ్యత

### చిన్న ముష్టూర్ లో మలేరియా అవగాహన ర్యాలీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత గ్రామస్తులు తమ వంతు బాధ్యతగా భావించాలని, దోమల నియంత్రణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సిహెచ్ నాగ రంగయ్య తెలిపారు. గురువారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న ముష్టూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ నాగ రంగయ్య గ్రామంలో మలేరియా పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా ఆడ అనాపిలస్ దోమ కాటు వలన సోకుతుందని తెలిపారు. దోమల నియంత్రణకు తమ ఇంటితోపాటు పరిష్కార ప్రాంతాల్లో నీటి నిల్వలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మలేరియా జ్వరం సోకిన వారికి మొదట చెలివేసి, జ్వరం వచ్చి తరువాత చెమటలు పట్టి జ్వరం విడిచిపెడుతుందని,



ఇలాంటి లక్షణాలు ఉంటే మలేరియా వచ్చినట్లు భావించాలని సూచించారు. మలేరియా లక్షణాలు సోకిన బాధితులు వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమల నియంత్రణకు దోమ తెరలు, అలౌట్, మస్కిటో కాయిల్ వాడాలని, సాయంత్రం వేపాకు పొగ వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం హేమలత, సి ఓ భగవాన్ దాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



### బెలుగుప్ప తండాలో

# టిడిపి విజయోత్సవ సంబరాలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్న బెళగుప్ప తండా టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని బెలుగుప్ప తండా లోగత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ 21 ఓట్ల మెజార్టీ సాధించడంతో నాయకులు కార్యకర్తలు అంతులేని ఆనందం నెలకొంది. బెలుగుప్ప తండా గిరిజన నాయకులు మాజీ ఎంపిటీసీ లక్ష్మీబాయి, సీనియర్ నాయకులు లక్ష్మానాయక్, గోవింద నాయక్, విజయ్ కుమార్ నాయక్. శీనా నాయక్, ప్రభాకర్ నాయక్, సోషల్ మీడియా కార్యకర్త ప్రవీణ్ కుమార్ నాయక్, ప్రసాద్ నాయక్, చంద్ర నాయక్ ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున వివిధ వాహనాలలో కౌకుంట్ల గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు పూల బొకేలు, పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాండా లో జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి, మాజీ ఎంపిటీసీ సభ్యురాలు లక్ష్మీబాయి, మాజీ ఎంపిటీసీ కంచి రాముడు కార్యకర్తలు పూలమాలలు వేసి, కేక్ ను కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. టపాసులు పేలుస్తూ సాంప్రదాయ దుస్తులను ధరించి, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. తాండాలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో టిడిపి మండల నాయకులకు సన్మానం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం లో బెలుగుప్ప మండలలో టిడిపికి అత్యధిక మెజార్టీ తెప్పించి గెలిపించుకుంటామని చెప్పిన మాట ప్రకారం అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం గెలిపించినందుకు బెలుగుప్ప నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, మాజీ ఎంపిటిసి కంచరాముడు, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామిలకు మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మండల నాయకులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



అనంతరం నాయకులు మాట్లాడుతూ మండలంలో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ టిడిపి పార్టీకి మండల వ్యాప్తంగా 4667 మెజార్టీ తెప్పించుకోగలమని మండల లో భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలకు అలాగే పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### టిడిపి విజయానికి

# బాటలు వేసిన జనసేన...

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, హిందూపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కలిసిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం లో పుట్టపర్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి పల్లె సింధూర, హిందూపురం ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ విజయానికి జనసేన పార్టీ బాటలు వేసింది. ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న పల్లె సింధూర గెలుపునకు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ విశేష కృషి చేశారు. ప్రచార సమయంలో ఆరు మండలాల్లో కలియ తిరుగుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలను మమేకం చేసుకొని క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించడం పల్లె సింధూర రెడ్డి విజయానికి ఎంతో కలిసి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే జనసేన నాయకులు కార్యకర్తల తరపున పుట్టపర్తి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ పుట్టపర్తి తొలి మహిళ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే హిందూపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ అందించిన సహకారం పట్ల మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ లు కృతజ్ఞతలు తెలిపారు.

### విడపనకల్లు టిడిపి కార్యకర్తలు,

# నాయకుల సంబరాలు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని బి కొత్తకోట గ్రామం నందు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ 21704 మెజారిటీతో గెలిచినందుకు సంబరాలు జరుపుకున్నారు. పయ్యావుల కేశవ కు మంత్రి పదవి రావాలంటూ కొత్తకోట గ్రామంలో షేక్ బాదేషా దర్గా నందు మొక్కుబడిగా 151 టెంకాయలు కొట్టడమైనది. ఈ కార్యక్రమంలో కొత్తకోట విడపనకల్లు టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.



## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో గురువారం ఉండవల్లి లోని చంద్రబాబు నాయుడు స్వగృహంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో భారీ మెజార్టీతో దగ్గుపాటి ప్రసాద్ గెలవడం పట్ల చంద్రబాబు నాయుడు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను ఆలింగనం చేసుకొని, వెల్డన్ ప్రసాద్ అంటూ అభినందించారు. అనంతపురం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు.



## ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన మేక చంద్రబాబు..

### గజమాలతో సత్కరించిన బీసీ నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌లను బెస్త సేవా సంఘం గౌరవాధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు మేక చంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలుపొందిన అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుపాటి ప్రసాద్‌లను గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా మేక చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి.. అత్యధిక మెజార్టీలతో టీడీపీ అభ్యర్థులను గెలిపించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పర శ్రీనివాసులు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి జశ్వంత్ వ్యాస్, జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, కార్తిక్ రాయల్, బీకేఎస్ నరేశ్ వాల్మీకి, బెస్త అశోక్, జగదీష్ రాయల్, పవన్, అనిల్, ఉప్పర మనోజ్, వినయ్, నూర్, జిలాన్, జనసేన నాయకులు సాగర్, భార్గవ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.







### హింసాత్మక ఘటనలకు పాల్పడినా...

## ఆస్తుల ధ్వంసాలకు తెగబడినా షీట్స్ ఓపెన్ చేస్తాం

### జిల్లా ఎస్పీ గౌతమిశాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గంలో నిన్న ఓ నాయకుని ఇంటిపై జరిగిన దాడి ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎవర్నీ ఉపేక్షించొద్దు...శాంతిభద్రతల పరిరక్షణే మన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ఫలితాల వెల్లడి తర్వాత అల్లర్లు, ఘర్షణలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాం అని తెలిపారు. సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి పికెట్లు ఏర్పాటు చేసి మొబైల్ పార్టీలు తిప్పుతున్నాం అని అన్నారు. ముఖ్యమైన గ్రామాల్లో ఏపీఎస్పీ, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ను రంగంలోకి దింపాం అని తెలిపారు. ఏ చిన్న ఘటన చోటు చేసుకున్నా కేసు నమోదు చేస్తున్నాం అని అన్నారు. నాన్ కాగ్నిజబుల్ నేరమైనా కోర్టు అనుమతితో ముందుకెళుతున్నాం అని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ముఖ్యంగా... హింసాత్మక ఘటనలకు, ఆస్తుల ధ్వంసాలకు పాల్పడకుండా ఉండేలా కిందిస్థాయి పార్టీ కేడరక్ సూచించాలని ఈ ఎన్నికలలో గెలిచిన, ఓడిన అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సమస్యలు సృష్టించే అవకాశమున్న వారిని బౌండోవర్ చేయించాం. వాళ్లే మళ్లీ ఈ తరహా ఘటనలకు పాల్పడితే బౌండోవర్ సమయంలో ష్యూరిటీ ఇచ్చిన మొత్తం కట్టించడం... కట్టకపోతే జైలుకెళ్లడం జరుగుతుంది. వీటితో పాటు కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, పట్టణ సి.ఐ హరినాథ్ లు పాల్గొన్నారు.



## దోచుకున్నారు.. దాచుకున్నారు..

# అను'మతులు'లేవ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### మచ్చుకు ఒకటి అనంతనగరంలోని కమలానగర్‌ను తీసుకుంటే...

ఈ ప్రాంతం పక్కా అనంత పట్టణ ప్రణాళిక నిబంధనల మేరకు రికార్డుల ప్రకారం కూడా నివాసానికి సంబంధించినది. అయితే ఎటు చూసినా ఈ ప్రాంతంలో భవన అనుమతులు నివాసానికి తీసుకొని పక్కా కమర్షియల్ గా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తూ ఉండడం, వీటన్నింటిని అధికారులు చూస్తూ ఏమి చేయకపోవడం చూస్తే ఎవరికైనా అనుమానం కలగక మానదు. దీని వెనుక ఆంతర్యం ఏంటబ్బా!! అని 'మేజర్ న్యూస్' పరిశీలన చేయగా ప్లానింగ్ విభాగంలో గడిచిన ఐదేళ్ల నుండి పనిచేసే, పనిచేసిపోయిన పలువురు అధికారులు ఈ అక్రమ నిర్మాణాల్లో బాగానే వెనకేసుకుని సొంత ఖాతాల్లో మొత్తాలు, ఆస్తులు పెంచుకున్నారని వినికిడి. వీరందరిని కట్టడి చేయాల్సిన నిఘా, దర్యాప్తు సంస్థల అధికారులు సైతం ఏమి చర్యలు తీసుకోకపోవడం చూస్తే ఆ అవినీతిలో వారికి కూడా వాటాలు ఉన్నాయా? అని అనుమానం కలగదు. అనంత నగర పరిధిలో విచ్చలవిడిగా వెలసిన ఈ అనధికారిక భవంతులకు ఏ భవంతి నుండి ఎంతెంత వసూలు చేశారూ అందులో పాలకవర్గం పాత్ర ఎంత? ఆ మహిళా అధికారిణి ప్రమేయం ఇందులో ఏ మేరకు ఉందో మరో కథనంలో స్పష్టంగా పాఠకుల ముందుకు మీ 'మేజర్ న్యూస్'.





అనంతపురం కమలానగర్ లో వెలసిన ఈ భవంతులన్నీ రెసిడెన్షియల్ నిర్మాణంకు అనుమతి తీసుకొని కమర్షియల్ గా ఏర్పాటైనవే ...



# ప్రజాతీర్పును గౌరవిస్తాం

**– నియోజకవర్గంలోని కార్యకర్తలకు అండగా ఉంటా**
**– కదిరి వైసిపి ఇంచార్జ్ బిఎస్ మక్బూల్**

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎన్నికల లో గెలుపు ఓటములు సహజ మని, ప్రజలు ఇచ్చిన తీర్పుని గౌరవిస్తామని, నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్య కర్తలకు అండగా ఉంటానని కదిరి వైసిపి ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. గురువారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్యక ర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఐదేళ్ల పాలనా కాలంలో సంక్షేమ విప్లవాన్ని సృష్టించారాన్ని తెలిపారు. మా పార్టీ ఓటమి కి గల కారణాలను సమీక్షిం చుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎప్పుడు భరోసా ఇచ్చారు. తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంటను సన్మానించిన యువ నాయకులు



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ అఖండ మెజారీ టతో గెలుపొందగా గురు వారం తనకల్లు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయ కులు తోట కిషోర్, నాగార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను దృశ్యాలువ కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కదిరి నియోజకవర్గం తోపా టు తనకల్లు మండ లంలో తనదైన శైలిలో ప్రజాసేవకే అంకితమైన కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, నాగార్జున, జిలాన్ భాష, ప్రసాద్, ఆషిక్, మల్లికార్జున, రమణ పాల్గొన్నారు.

## ధర్మవరపు మురళిని గజమాలతో సత్కరించిన గోనిపట్ల శ్రీనివాసులు..

రాప్తాడు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాప్తాడు మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళిని రాప్తాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గోనిపట్ల శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు గురువారం అనంతపురం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ చేసిన అరాచకాలు చూడలేక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక తెలుగుదేశం పార్టీకి, పరిటాల సునీత కే సాధ్యమన్నారు, 2014లో తెలుగుదేశం ప్రభుత్వంలో ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ సాకే తిరుపాలు,పంపు ఇంద్ర,గంగలకుంట కృష్ణ, పంపు కొండప్ప, రంగా, గేట్ సత్తి,నందకుమార్, లక్ష్మణ్ ,శివ,రాముడు, లింగమయ్య, రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని కేంద్ర గ్రంథాల యంలో సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వేసవి శిక్షణ శిబిరము 23 వ రోజు కొనసాగింది. ఉదయం 8:00 నుండి 8:45 యోగ ,8:45 నుండి 9:30 డ్రాయింగ్ కంపీటీషన్, 9:30 నుండి 10:00 కథలు, పద్యాలు చెప్పడం, 10:00నుండి 10:10 విరామం,10:10 నుండి10:45 వరకు కరాటే,10:45 నుండి11:15 పుస్తక పఠనం,11:15 నుండి 11:45 డ్యాన్స్ రమేశ్ అకాడమీ మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ, సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహమ్మద్, కావేరి, ముత్యాలమ్మ ఉజ్జినేస్వారి, తదితరులు. పాల్గొన్నారు. 65 మంది విద్యార్థులు హాజరు అయినారు. సమ్మర్ క్యాంపు లో రిసోస్పర్సన్స్ గా ఎం. వెంకటేషప్ప అనిల్ రమేష్, శ్రీనివాసులు మహేష్, విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# విత్తన వేరుశనగ పంపిణీపై మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ నెట్టికంటయ్య సమీక్ష..



కూడేరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యాప్తంగా ఉన్న 12 ఆర్బికే సిబ్బంది తో, మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్, ఆర్టికల్చర్ ఆఫీసర్ నెట్టికంటయ్య గురువారం 2024 ఖరీఫ్ సీజన్ కి సంబం దించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లో చర్చించిన అంశాలు, మండలం లో జరుగుతున్న రాయితీ వేరుశెనగ పంపిణీ గురించి,మండలాన్ని ఈ మధ్యనే వచ్చిన 50 క్వింటాళ్ల ఎల్ ఆర్ జి 52 విత్తన రిజిస్ట్రేషన్ పంపిణీ గురించి, ఈ సంవత్సరంఖరీఫ్ ఆర్ బి కే పరిధిలో వివిధ గ్రామాలలో సాగవుతున్న వివిధ పంటల సాగు గురించి సమీక్షించారు. ఇంత వరకూ మండలం లోని 12 రైతు భరోసా కేంద్రాలలో రాయితీ వేరుశెనగ రైతులకు సంబంధించి మొత్తంగా 2730 మంది రైతులు రాయితీ కాయలకోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, వీరిలో 2340 మంది రైతులకు 2176 క్వింటాళ్ల రాయితీ కె రకం వేరుశెనగ కాయలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఎల్ ఆర్ జి -52 రకం రాయితీ కంది 50 క్వింటాళ్ల విత్తనాలు మండలం లోని రైతు భరోసా కేంద్రాలకు అందజేశామని , కావలిసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకొని 4కేజీల సంచికి సబ్సిడీ పోను 392/చెల్లించాలి అని మండలంలోని రైతులకు మండల వ్యవసాయాధికారి విజయకుమార్ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శైలజ, అన్ని గ్రామాల రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పదవిని త్యజించేందుకు

# జేసీ ప్రభాకర్ రెడ్డి సిద్ధం..

**– తాడిపత్రిలో కుంటుపడిన అభివృద్ధిని సాధిస్తాం..**

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ పదవికి జేసీ ప్రభాకర్ రెడ్డి నెల రోజుల లోపు రాజీనామా చేస్తానని అనంతపురం జిల్లా కేంద్రంలో నివాసంలో సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 74 మున్సిపాలిటీలలో వైసీపీ అధికారంలోకి వచ్చిందని తాడిపత్రి మున్సిపాలిటీ మాత్రం టీడీపీ కైవసం చేసుకుంది అన్నారు. ఆయన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనప్పుడు నాలుగు సంవత్సరాలలో మున్సిపల్



కౌన్సిలర్లను సంవత్సరానికి ఒకరు చొప్పున మున్సిపల్ చైర్మన్ గా మరికొంతమంది కౌన్సిలర్లను, మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎంపిక చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అయితే జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అధికారం కైవసం చేసుకుంది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి తన మున్సిపల్ చైర్మన్ పదవికి నెల రోజుల్లోపు రాజీనామా చేస్తున్నానని జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. గత ఐదు సంవత్సరాల్లో తాడిపత్రిలో కుంటుపడిన అభివృద్ధిని నూతన నియమించే చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధిస్తామని పేర్కొన్నారు.

# ఎక్కడికి పారిపోయారో?

**-ఫలితాలు వెలువడగానే కనిపించని వైసీపీ నేతలు**
**-వైసీపీ హయాంలో అనేక అరాచకాలు**
**-తమ తప్పులు ఎత్తిచూపుతారోనన్న భయంతో పరారీకి కారణమా ?**



**ధర్మవరం మేజర్ న్యూస్..** వైసీపీ ప్రభుత్వాన్ని' అడ్డుపెట్టుకుని ఎన్నో అరాచ కాలు, దాడులకు పాల్పడిన వైసీపీ నేతల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారిం ది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎం కాగానే మరో 20 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామంటూ చేసినవ్యాఖ్యలు కూడా ఆ పార్టీ నేతల్లో కొంత దైర్యాన్ని ఇచ్చినట్టు ఉంది. ఆ దైర్యమే అనేక తప్పుల వైపు తీసుకెళ్లినట్టు ఉంది.ప్రస్తుతం అధికారం మారీ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభంజనం సృష్టించి ఏకంగా 164 సీట్లు దక్కించుకోగా వైసీపీకి కేవలం 11 సీట్లలో మాత్రమే గెలిచింది. అధికారం మార్పిడి కావడంతో ద్వితియ శ్రేణి నాయకులు, ప్యాక్షన్ ముద్ర పడిన నాయకుల పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. ప్రధానంగా ధర్మవరంలో ఎన్డీఏ బాగస్వామ్యంలో భాగంగా బీజేపీ తరపున సత్యకుమార్యాదవ్ విజయం సాదిం చారు. ఈ ఎన్నికలలో వైసీపీ తరపున పోటీ చేసిన కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరాజయం కాకతప్పలేదు. కేతిరెడ్డిని అడ్డుపెట్టుకుని నియోజకవర్గవ్యాప్తంగా 50 నుంచి 60మంది వరకు వారు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు, భూదందాలు, బెదిరింపులు అన్ని ఇన్నీకావు. ఎక్కడైనా వివాదాస్పదమైన భూమి కనిపిస్తే ఆ భూమియజమానులను బెదిరించి రిజిస్టర్ చేయించుకుని కోట్లకు పడగలెత్తినవారు ఇక్కడ లేక పోలేదు. ప్రధానంగా ధర్మవరం మ ండలం, పట్టణ, ముదిగుబ్బ మండలానికి చెందిన కొందరు వైసీపీ నేతలు జనాలపై పడి దోచుకుతిన్నారన్న అపవాదును మూటకట్టుకున్నారు.

వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లకాలంలో దౌర్జన్యాలు, దాడులు, భూదందాలకు పాల్పడిన కొందరునేతలు అం దులో తాము ఎక్కడ ఇరు క్కుంటామోనన్నభయంతో ఊరు వదిలి పారిపోయినట్టు విశ్వసనీయసమాచారం. గొట్లూరు ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు అధినాయకుడిని అడ్డుపెట్టుకుని చేసిన అరాచకాలు అన్ని ఇన్నీకావు. విలువైన స్థలాలు కనిపిస్తే ఎంతటి వారైన అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డిని అడ్డుపెట్టుకుని చేసినఅరాచకాలు, దౌర్జన్యాలు, సెటిల్మెం ట్లు ఇప్పటికీ కాదు ఎప్పటికీ నియోజకవర్గ ప్రజలే మరిచిపోలేనివిధంగా ఆయన పలు దుశ్చర్యలకు పాల్పడినట్టు తెలుస్తోంది. అదే విదంగా మండలానికి చెందిన మరో ముగ్గురు ప్యాక్షనిస్టులతో పాటు మ దిగుబ్బ ప్రాంతానికి చెందిన మరో కొందరు నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన పాపాలుఅన్ని ఇన్నీకావు. ఇలాంటి పరిస్థితిలోఇక్కడ ఉండి అటు టీడీపీతోనూ ఇటు పోలీసులతోనూ ఇబ్బందులు పడేబదులు కొన్నాళ్లు తలదాచుకుంటే పోలా అనుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది.

**వైసీపీ అధికారం మాటున చేసిన పాపాలు ఎన్నెన్నో..**

వైసీపీ అవినీతిని ప్రశ్నించారన్న నెపంతోఏకంగా ప్రెస్మీట్ కోసం ప్రెస్ క్లబ్లోకి వెళ్లిన ప్రతిపక్ష పార్టీకిచెందిన కొందరు నేతలపై కత్తులు, రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచన విషయం తెలిసిందే. ఇలాంటి ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వ్యక్తులను మందలించాల్సింది పోయి వారిని వెనుకేసుకుని రావడమే కాకుండా వారికి నజరానగా ప్రభుత్వ ఇంటి పట్టాలు పంపిణీ చేయడం ఇప్పటికీ నియోజకవర్గ ప్రజలు మరిచిపోలేదు. ధర్మవరం పట్టణం లోని చేనేత వర్గంకు చెందిన ఓవ్యక్తికి బత్తలపల్లిలో భూమి ఉంది. ఆ భూమిపై కన్నుపడిన అధినాయకుడు కొందరు వైసీపీ నాయకులు కలిసి ఆ కుటుంబాన్ని తీవ్ర క్షోభకు గురిచేసి బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు సదరు వ్యక్తి ఎన్నికల. సమయంలో విలేఖరుల సమావేశంలో ఆవేదన వెల్లగక్కాడు. ప్రస్తుతం ఆ వ్యక్తి సార్వత్రిక ఎన్నికలలో ధర్మవరంనియోజకవర్గ స్వతంత్ర అసెంబ్లీగా అభ్యర్థిగా పోటీ చేశారు. ఇలాంటి భూదోపీడీలు ప్రతిమండలం, పట్టణంలో దోచుకోవడంలో ఆ పార్టీ అపజయానికి ప్రధానకారణంగా నిలుస్తోంది.

## జగన్మోహన్ రెడ్డి

# తప్పిదాలే ఘోర ఓటమికి కారణం!!

**-కార్యకర్తలను, నాయకులను గాలికి వదిలేయడమే కారణం**

**-వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులకు తీవ్ర అన్యాయం**

**-మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఘోరంగా ఓటమిపాలు రావడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కార్యకర్తలను నాయకులను గాలికి వదిలేయడమే కారణం వారిని ఏనాడు పట్టించుకోవడంలేదని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన చోస్రృతో వార్డు మెంబర్లను ఎమ్మెల్యేలుగా చేశారని ఎమ్మెల్యేలను మంత్రులుగా చేశారని అయితే పార్టీని, జెండాను భుజాలపై మోసిన కార్యకర్తలను జైలు పాలు చేశారని అయినా ఏనాడు ఎందుకిలా జరుగుతోందని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేవలం పెనుకొండ నియోజకవర్గం లోనే 104 కేసులు పెట్టడంతో పాటు ఒకే కులస్తులపై 48 కేసులు పెట్టిన ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లిన పట్టించుకోలేదని కార్యకర్తలు ఏమి చేయాలని దుస్థితిలో స్తబ్దతగా మారిపోయారని తెలిపారు,

అదేవిధంగా కమిషన్లకు సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టారని అయినా బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పులు పాలు కావడం జరిగింది అన్నారు నాలుగున్నర సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితితోనేడు ఓటమికి కారణమన్నారు,

అలాగే ఒక సమాధి కట్టాలన్న ఒక ట్రాక్టర్ ఇసుక రూ.6 వేలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని పాలవట్టి కూడా కొంతమంది రైతులకే బిక్షం వేసినట్లు వేశారని రైతులకు వైసిపి హయాంలో ఎలాంటి న్యాయం జరగలేదన్నారు ఆటోలో ట్రైలర్లకు ఇచ్చిన మాదిరిగా కూడా 10000 రూపాయల ప్రకారం రైతులకు ఇచ్చి ఉంటే ఎంతో మేలు జరిగేదని ఒక ప్రభుత్వాన్ని ఆర్గనైజేషన్ మాదిరిగా నడిపారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులను గురించి చేసుకొని మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఏకతాటిపై తీసుకురావాలని లేకపోతే పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.

## నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయండి



**బత్తులపల్లి మేజర్ న్యూస్:** నాణ్యమైన వేరుశనగవిత్తన కాయలను పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు అధికారులను కోరారు. గురు వారం స్థానిక సచివాలయంలో ఉన్న విత్తన వేరుశెనక్కాయల నాణ్యతను పరిశీలించారు. రైతు సంఘం నాయకుడు కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సాగులో రైతులకు నాణ్యమైన విత్తనకాయలను మాత్రమే పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఏటా రైతులకు ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని అధికారులు వీటిపై దృష్టి సారించి అన్ని రకాల విత్తనాకాయలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కుళ్లాయప్ప, రామకృష్ణ,నారాయణ, రాజా తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు అండగా పరిటాల సునీతమ్మ

**-టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి రామ్మూర్తి నాయుడు**



**రామగిరి మేజర్ న్యూస్ :** అన్ని వర్గాలకు అండగా మన పరిటాల సునీతమ్మ ఉం టుందని రామగిరి మండలం తెదేప సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి మరియు రామ్మూర్తి నాయుడు అన్నారు. అనంతపురంలోని పరిటాల క్యాంపు కార్యాల యంలో గురువారం కేక్ కట్ చేసి సంబరాలను చేసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలవడంతో త్వరలో మంత్రి అవుతారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు .ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, ముప్పాల శివకుమార్, చెర్లోపల్లి నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రొద్దం పరిధిలోని గ్రామాల్లో

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రొద్దం, మేజర్ న్యూస్ :** శుక్రవారం రొద్దం సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా రొద్దం విద్యుత్ సబ్ స్టేషను పరిదిలో ఉన్న గ్రామాలు రొద్దం, రొద్దకంపల్లి, నారనాగేపల్లి, యం కొత్త పల్లి , కనుమెర, గౌరాజుపల్లి, తాడంగిపల్లి, మోపర్ల పల్లి, రెడ్డి పల్లి, డొడగట్ట, గోనిమేకలపల్లి, పెద్ద గువ్వలపల్లి, చిన్నమంతూరు, పెద్ద కోడిపల్లి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉదయం 8.00 నుండి సాయంకాలము 5.00 వరకు ఉంటుంది కాబట్టి వినియోగదారులు సహకరించాలని కోరుతున్నామని ఏఈ శ్రీనివాసమూర్తి కోరారు.

షిరిడి సాయిబాబా ఆలయంలో తెదేపా శ్రేణుల ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే కేశవ్ గెలిచినందుకు

# 101 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ తిరుగులేని విజయాన్ని సాధించ డంతో తెదేపా ఎస్సీ విభాగం నాయకులు ఎం. వరప్రసాద్ ఆధ్వ ర్యంలో స్థానిక షిరిడీ సాయినాధుని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు వారం ఎస్సీ విభాగం నాయకులు ఎం. వరప్రసాద్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయినాధుని చెంత ప్రత్యేక పూజలు జరిపారు. శిరిడి సాయిబాబా కృపతోనే పయ్యావుల కేశవ్ తో పాటు ఎన్డీఏ కూటమికి రాష్ట్రవ్యాప్తంగా తిరుగులేని విజయం సాకారమైనట్లు పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు తెలిపారు. అనంతరం సాయినాధుని మందిరం ముందు 101 కొబ్బరి కొబ్బరికాయలు కొట్టిన పార్టీ శ్రేణులు తమ మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి ఆలయం వద్ద ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీ కేకు కోసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు . రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన పాలన అందించేందుకు షిరిడి సాయి నాధుడు అన్ని విధాల బలాన్ని చేకూర్చి తన ఆశీర్వచనం ప్రసాదించాలని నాయకులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, వార్డు సభ్యులు రామాంజనేయులు, బి. గోపాల్, కోళ్ల చంద్రమోహన్, ఎం. గంగన్న, సాకే కృష్ణ, బాబు, ప్రసాద్, వీరేష్ బాబు, సాకే మల్లికార్జున, బి. శీను, రామకృష్ణ, సాకే రాజశేఖర్, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు - సోమల ప్రకాష్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నరేంద్ర మోడీ ఆధ్వ ర్యంలోని బిజెపి పార్టీకి కేంద్రంలో మూడవసారి అధికారం అందించ డానికి మద్దతుగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపు తున్నామని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా, అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ తెలిపారు. గత 10 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ఆధ్వ ర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశ సమ గ్రత, దేశ సమగ్ర అభి వృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేసిందన్నా రు. ప్రపంచ స్థాయిలో భారతదేశానికి గుర్తింపు సాధించి పెట్టడం జరిగింద న్నారు. ఏ అవసరం వచ్చినా ప్రపంచ దేశాలు భారత వైపు చూసేలా తన పాల నాధక్షతను నిరూ పించుకున్నారన్నారు. దేశీయ, విదేశీ కుట్రలను భగ్నం చేస్తూ దేశ ప్రజలు నరేంద్ర మోడీకి అండగా నిలచి మూడోసారి అధికారం అందించారన్నారు. బిజెపి పార్టీ పట్ల నరేంద్ర మోడీ విధా నాల పట్ల ప్రజలు ఉంచిన నమ్మకం, వారి ఆశయాల సాధనకు బిజెపి మరింత జవా బుదారీతనంతో కృషి చేస్తుంది అన్నారు, కేంద్రంలోనూ రాష్ట్రం లోనూ ఎన్డీఏ కూట మికి ప్రజలు ఓటు వేసి గెలిపించారన్నారు. స్వల్ప వ్యవధిలో మొదటి ప్రయత్నం లోనే ధర్మవరం శాసన సభ్యులుగా గెలుపొంది నకూటమి అభ్యర్థి సత్య కుమార్ యా దవ్ , ఇతర శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి విజయానికి కురిచేసిన నాయకులు, కార్యక ర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: నీట్ పరీక్షా ఫలితాలలో ప్రతిభ చాటిన ఇరువురు విద్యార్థులకు గురువారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప ఆధ్వర్యంలో సన్మా నించారు. నీట్ పరీక్షా ఫలితాలలో ఎస్టీ కేటగిరీ కింద 116 ర్యాంకు సాధించిన గణేష్ నాయక్, 2821 పవర్ ర్యాంకు సాధించిన జ్యోతి ప్రసాద్ నాయక్ లని ఈ సందర్భంగా పలువు లు ప్రశంసిస్తూ శాలు వాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమణప్ప మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి ప్రతి చిన్నారి భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించు కొని వాటిని సాధిం చడానికి కృషి చేయా లన్నారు. పాఠ్యాంశా లతోపాటు లోకజ్ఞానం పెంపొందించు కొనడానికి, పఠనా శక్తిని పెంపొందించుకోనడానికి ప్రతి విద్యార్థి గ్రంథాల యాలను ఒక వేదికగా చేసుకోవా లన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థు లకు ఆంగ్లం, హిందీ పాఠ్యాంశాలను బోధించడం జరిగిం దని, విద్యార్థుల లోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రత్యేక ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు వంటివి నిర్వహించి విజేతలకు బహుమ తులు అందించినట్లు గ్రంథాలయాధికారి బొజ్జే నాయక్ తెలి పారు. నీట్ పరీక్షా ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విజయభాస్కర్, ఈశ్వరయ్య, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, విశ్వనాథ్, సిబ్బంది ఖాదర్ భాషా, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న టీడీపీ శ్రేణులు

### -101 టెంకాయలు చెల్లింపు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మండల పరిధిలోని బాలేపల్లి తాండా టీడీపి నాయ కులు సోమ్లానాయక్, కమలమ్మ లు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనే యస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో 101 టెంకాయలు కొట్టి మొక్కలు తెచ్చుకు న్నారు. వారు మాట్లా డుతూ ఎన్నికల సమయంలో టీడీపి అధికారం లోకి రావడం తో పాటు, కదిరి ఎమ్మెల్యేగా ప్రజానేత వెంకట ప్రసాద్ గెలిపొందాలని మొక్కుకొన్నామని, మా కోరిక నెరవేరిన సంధర్భంగా 101 కొబ్బ రి కాయలు చెల్లించి స్వామివారి కృపలో భాగమయ్యామని, రాష్ట్ర ప్రజల కళ నేటికీ నెరవేరిందన్నారు. అభివృద్ధి కి మారుపేరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

పుట్టపర్తి మేజర్ న్యూస్: బాల్య వివాహాల నిరోధక చట్టంను పకడ్బం దీగా అమలు చేయాలని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక చట్టం, నియమ నిబంధనలపై మండల గ్రామస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం డివిజనల్ స్థాయి నుంచి గ్రామస్థాయి అధికా రులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, మహిళా పోలీసులు గ్రామాలలో ప్రజలకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నాయన్న సమాచారాన్ని పోలీస్ అధికారులకు ఇస్తే వారు గ్రామ స్థాయికి వచ్చి తల్లిదండ్రులకు అధికారుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. బాల్య వివాహం జరిగినట్టు పోలీసులకు సమాచారం అందిస్తే బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం వివాహం చేసిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం



మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం రెవెన్యూ డివిజనల్ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికారులను నియమించడం జరిగిం దన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, నియమ నిబంధనలపై డీసీపీ ఓ మహేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. బాలలపై లైంగిక దాడుల గురించి పిపిటి రూపంలో తెలియజేశారు. కార్యక్రమం లో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పుట్టపర్తి, సోమందేపల్లి,ఓడిసి సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ముగ్గురు యోధుల ప్రదేశ్ పుస్తకావిష్కరణ..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీకి 15 ఎమ్మెల్యే స్థానాలకు పరిమితం అన్న సర్వే 100 శాతం నిజమైందని పుట్టపర్తి నియోజకవర్గం పాలయ్యేకరి సంఘం అధ్యక్షుడు రాచనేని లక్ష్మీ నరసింహ నాయుడు అన్నారు. సామాజిక సేవా తత్పరుడు రామ దాసప్ప నాయుడు రచనలు ముద్రించిన ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ల పేరుతో ముగ్గురు యోధులు అన్న పుస్తకాన్ని గురువారం మండల కేంద్రం లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆవిష్కరణ గావిం చారు. జగన్మోహన్ రెడ్డి ఒంటెత్తు పోకడలు, చంద్రబాబు నాయుడు ను అక్రమ కేసుల పేరుతో జైల్లో పెట్టడం ల్యాండ్ టైటి లింగ్ వంటి అంశాలు ఈ పుస్తకంలో ప్రచురించినట్లు పేర్కొన్నారు.

## ఆర్.బి.కె.లను తనిఖీ చేసిన డిఏవో..

తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని కుర్లి, లక్కసముద్రం పంచాయతీలలోని గ్రామ రైతు భరోసా కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు , మండల వ్యవసాయ అధికారి షాదాబ్ లు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఇటీవల రైతులకు సబ్సిడీతో పంపిణీ చేసిన విత్తన వేరుశ నక్కాయల పంపిణీ వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులందరూ కచ్చితంగా పంటలు వేయాలని క్రాప్ బుకింగ్ చేసుకోవాలని రైతులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు పాల్గొన్నారు.



## అదృశ్యం కేసులు ఛేదించిన పోలీసులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓడి చెరువు మండల కేంద్రానికి చెందిన కే. షామీర్ 2022 ఏప్రిల్ 27వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో తల్లితో గొడవపడి వేయి రూపాయలు నగదు తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లి 2022 సంవ త్సరం 2న నా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ ఆధ్వర్యంలో ఓడిసి ఎస్ఐ వంశీకృష్ణ పోలీస్ సిబ్బంది గ్యాస్ నమోదు చేసి, క్రిమినల్ ఇంటెలిజెన్సీ సిస్టం సాంకేతిక సహకారంతో చిలమత్తూరు నీ పోలీస్ స్టేషన్ పరిధి లోని క్రైమ్ నెంబర్ 77/ 2022 , ఐపిసి సెక్షన్ 304-%ఋ% కేసులో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి చనిపోయిన వ్యక్తి తప్పిపోయిన శామీర్ భాష ఫోటోతో సరిపోడంతో షామీర్ భాష తల్లిదండ్రుల సహకారంతో గుర్తించినట్లు తెలిపారు. సాంకేతిక తను ఉపయోగించి తప్పిపోయిన వ్యక్తి నీ గుర్తించిన ఎస్సై సిబ్బందిని ఉన్నతాధి కారులు అభినందిం చారు.

## కమ్మవారిపల్లిలో సంబరాలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధిక స్థానాలలో ఘన విజయంసాధించి అధికారం లోకి రావడం తో మండల పరిధిలోని కమ్మవారిపల్లిలో టీడిపి యువ నాయ కులు ఎంతో ఉత్సా హంతో సంబరాలు జరుపుకున్నారు.ముఖ్య అతిథిగా మాజీ మండల కన్వీనర్ దాదేం వెంకట శివారెడ్డి విచ్చేసి స్వీట్లుపంచి ఒకరికొకరు తినిపించు కొని సంతోషం వ్యక్తపరచు కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకిల్ వేగం గా దూసుకు వెళ్ళి%శీ%దని, ప్రజామోస ప్రభుత్వాలకు ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పారని, కదిరి ఎమ్మెల్యే గా కంది కుంట వెంకటప్రసాద్ విజయం సాధించడం ఎంతో ఆనందాయకం అని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు పాలన లో పరుగులు తీస్తుందని. ఐటి రంగం కు మెరు గులు దిద్ది ఎన్నో జీవితాలలో వెలుగు నింపిన ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దని రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ఇంక అంతా స్వర్ణ యుగం అన్నారు. కార్యక్రమంలో మొలక దామోదర్ రెడ్డి, దాదేం రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నరేంద్ర రావు, రాంజీ రావు, మనోహర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురము టౌన్ నందలి ఎం జి పెట్రోల్ బంకు తపోవనము మద్య సర్వీస్ రోడ్ నందు తేదీ 02.06.2024న రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదములో గుర్తు తెలియని వ్యక్తి మృతి. మృతిడి ఆచూకీ గురించి ఈ నెల తేదీ 02.06.2024న రాత్రి 11.00 గంటల సమయములో పెట్రోల్ బంకు-తపోవనము వైపు వెళ్ళు సర్వీస్ రోడ్డు, న్యూ ఆఫీయా ఆటొ మొబైల్స్ ముందర టీవీఎస్ ఎక్స్ఎల్ 04 బీసీ 0976 లో వెళ్ళు వ్యక్తి , గుర్తు తెలియని ఆటోను ఢీ కొట్టడముతో ఆ వ్యక్తికి రక్త గాయాలు అయ్యి అపస్మారక స్థితిలో ఉండగా అతడిని 108 అంబులెన్స్ ద్వారా అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడము జరిగింది. అతను ఈ రోజు అనగా తేదీ 06.06.2024 రక్త గాయాలతో కోలుకోలేక చనిపోవడము జరిగినది. ప్రస్తుతము మృతదేహము అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు కలదు. అయితే అప్పటి నుండి ఇంత వరకు అతని గుర్తింపు గాని, ఆచూకీ గాని తెలియరాలేదు. ఈ విషయంలో ఎవరైనా అతని ఆచూకీ తెలిసినట్లైతే ట్రాఫిక్ సీఐ సెల్ నెంబరు (93460 10570)కి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

# నరసింహస్వామి ద్వారంను ధ్వంసం చేసిన దుండగులు

– గుప్త నిధుల కోసం ధ్వంసం చేసి నట్లు స్థానికుల ఆరోపణ – కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఈవో శ్రీనివాసులు రెడ్డి పరిశీలన





**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** మండలంలోని కటారుపల్లి క్రాస్ గ్రామ సమీపంలో ఖబ్బం నరసింహ స్వామి ధ్వజస్తంభం ఎదురుగా ఉన్నటువంటి పూర్వీకుల కాలం నాటి ద్వారం ధ్వంసం చేయడం జరిగింది. కదిరి లక్ష్మీ నరసిం హస్వామి ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి గురువారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్స రాల చరిత్ర కలిగిన ధ్వజస్తంభం ఎదురుగా ఉన్నటువంటి ద్వారం గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం ధ్వంసం చేశారని స్థానికులు వారితో పేర్కొన్నారు. గాండ్ల పెంటకు చెందిన ధూర్జటి నరసింహా రావు 1930 సంవత్సరంలో ఈ ద్వారం శిథిలమైందని,1935వ సంవత్సరంలో పునఃప్రతిష్ట చేసినట్లు అక్కడి శిల్పాలపై చెక్కారు. పునః ప్రతిష్ట చేసినప్పటినుండి ప్రతి సంవత్సరం పాల్గుణ, శుద్ధ పౌర్ణమి నాడు ( కదిరి పున్నమి) రోజు న అక్కడ బ్రాహ్మణ సమర్పణ అన్నసంత న్నర్పణ చేసేవారని ధూర్జటి నరసింహా రావు మనవళ్ళు తెలిపారు. ఈ ద్వారంకు సమీపమున ఆలయ భూములు సుమారు 14 ఎకరాలు ఉన్న వాటి యొక్క ఆదాయం 4000 వరకు ఉన్న ఎటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించకపోవడం వలన ధ్వజస్తంభం వద్దే అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ధ్వజస్తంభం నరసింహ స్వామి ఆలయ పరిధి లోనికి ఉన్నా కూడా దేవాదాయ శాఖ అధికారులు పట్టించు కోకపోవడం వల్లనే అనుమానాస్పద వ్యక్తులు గుప్త నిధుల కోసం ఈ విధంగా పురాతన ద్వారాన్ని ధ్వంసం చేశారని స్థానికులు ఈవో శ్రీనివాసులు రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ శ్రీనివా సులు రెడ్డి మాట్లాడు తూ పురాతన ధ్వజ స్తంభం, ద్వారాన్ని పరిరక్షించచడానికి చర్యలు తీసుకుంటా మని, పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కదిరి పున్నమి నాడు గతంలో మాదిరిగానే పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటా మని, అదేవిధంగా దుండగుల దాడిలో ధ్వంసం కాబడిన ద్వారంను పునః ప్రతిష్టిస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్య క్రమంలో సమరస తా సేవా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డి.ఎల్ నరసింహ రావు, సత్య సాయి జిల్లా విశ్వహిందూ పరిషత్ సహకార్యదర్శి రామ్మో హన్, కటారుపల్లి వేణుగోపాల్ రెడ్డి, దోనికొండ ఆనంద్, నంద వేమారెడ్డి,చిన్న ఓబులరెడ్డి,ధూర్జటి పవన్ కుమార్, సుధాక ర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు,కదిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## శాంతియుతంగా, విజయవంతంగా
# ముగిసిన సాధారణ ఎన్నికల ప్రక్రియ

– ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ప్రతి ఒక్కరూ ఎన్నికలకు అన్ని విధాలా సహకారం అందించారు

– జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్. వి.



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో సాధారణ ఎన్నికలు – 2024 ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సజావుగా సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.మార్చి నెలలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించచడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.విజయవంతంగా కౌంటింగ్ నిర్వహణకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మరియు అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు వారికి జిల్లా ఎన్నికల అధికారి ధన్యవాదాలు తెలియజేసారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించచడం చాలా సంతోషకరమన్నారు. బిఎల్ద, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో అందరు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు. అలాగే కౌంటింగ్ ముగిసిన తర్వాత జిల్లాలో శాంతి భద్రతలను కాపాడవలసినదిగా కోరియున్నారు, ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకారాన్ని అందించిన ప్రజలందరికి , ఇతర భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలిసిన యువ నాయకులు..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీతమ్మ గెలుపొం దడం జరిగింది. ఎమ్మె ల్యే పరిటాల సునీతమ్మ ను గురువారం మండ ల యువ నాయకులు యనమల హరినాథ్ రెడ్డి, సతీష్ చౌదరి, గుత్తా ప్రసాద్ లు వారి కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రజలు శ్రేయస్సే తెలు గుదేశం పార్టీ లక్ష్యం అని పేర్కొన్నట్లు యువ నాయకులు తెలిపారు.

## ఎంపీ బి.కే. పార్థసారథిని సన్మానించిన టిడిపి నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఇటీవల వెల్లడైనా ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన బి.కే పార్థసారథి హిందూ పురం పార్లమెంట్ సభ్యులుగా గెలుపొం దడం జరిగింది. గెలుపొందిన ఎంపీని గురువారం పెనుగొండ పట్టణంలో మండలం లోని ఎర్ర వంకపల్లి గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులను ఎంపీని కలిసి శుభా కాంక్షలు తెలియజే యడంతో పాటు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

హిందూపురం ఎంపీగా బీకే పార్థసారథి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తారని నాయకులు తెలిపారు. ఎంపీని సన్మానించిన వారిలో టిడిపి నాయ కులు చిట్రా ఆంజనేయులు, బండి రమణ, బండి వెంకటన నారా యణ, వెంకట శివారెడ్డి, వేణుగోపాల్, గంగు లప్ప, శ్రీరాములు, గంగప్ప, ప్రవీణ్, కార్తీక్, ప్రసాద్, శివ, పకీరప్ప ఇతర నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు అభినందనలు తెలిపిన
# టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలవడం శుభ పరిణామం అని అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ అన్నారు. గురువారం ఆయన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, దేవల మురళి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

